డీసీసీబీ చైర్మన్ పదవి ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది

యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో అజయ్‌కుమార్

మాట తప్పని యాదవులు : ఎంపీ నామా

# బీసీలను విస్మరించిన కాంగ్రెస్

ఖమ్మం, నవంబర్ 26: కాంగ్రెస్ పార్టీ బీసీలను విస్మరించిందని, కానీ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాధికారం అందించారని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ అఖిల భారత యాదవ మహాసభ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా యాదవ సంఘం తరుపున పువ్వాడకు పూర్తి మద్దతు ప్రకటించారు. తెలంగాణ షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు అధ్వర్యంలో ఆదివారం నగరంలోని మమత ఆసుపత్రిలోని పువ్వాడ క్యాంప్ కార్యాలయంలో జరిగిన సభలో అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. రాజ్యసభలో బడుగు లింగయ్యయాదవ్‌కి పదవి ఇచ్చినది సీఎం కేసీఆర్ అని, నేను, నామా కలిసి డీసీసీబీ చైర్మన్‌గా కూరాకుల నాగభూషణం యాదవ్‌కు పదవి ఇచ్చామన్నారు. బాబాయ్‌ని ఏకగ్రీవంగా గెలిపించుకునేందుకు నేను, నామా నాగేశ్వరరావు కలిసి కృషి చేశామన్నారు. డైరెక్టర్‌ల ఎంపికలో కూడా కాంగ్రెస్ వాళ్ళు బాబాయ్‌ని ఓడించేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, ఖమ్మం జిల్లా డీసీసీబీ చరిత్రలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఓకే ఒక యాదవ బిడ్డ నాగభూషణం అని, యాదవులకు సీఎం కేసీఆర్ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారని గుర్తు చేశారు. తలసాని శ్రీనివాస యాదవ్ వేరే పార్టీలో గెలిచినప్పటికీ సీఎం కేసీఆర్ ఆయనకు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న యాదవ సోదరులు అంతా ఏకమై బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మొదటి బ్యాలెట్‌లో మొదటి స్థానంలో ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు



డాక్టర్లు, మెడికల్ ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్

**మాట తప్పని యాదవులు : ఎంపీ నామా**

సభకు వచ్చిన ప్రతి ఒక్కరూ 100 ఓట్లు వేపించగల సత్తా కలిగిన వారేనని, మాట ఇస్తే తప్పనటువంటి చరిత్ర కలిగిన కులం యాదవ సంఘం అని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలో, హైదరబాద్‌లో యాదవ సంఘానికి సీఎం కేసీఆర్, పువ్వాడ అజయ్ భూమి కేటాయించారని, రాబోయే రోజుల్లో యాదవులు రాజకీయంగా అన్ని పదవులు అనుభవిస్తారన్నారు. మీరు బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవండన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, అమరగాని వెంకన్న, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి, మేకల సుగుణారావు, కోడి లింగయ్య, పగడాల మధు, కాట్రాల శ్రీరాములు, మొర్రిమేకల కోటయ్య, రామ్మూర్తి, మోహన్‌రావు, మల్లేశ్, రాములు, తొట్టి వెంకన్న, కోటి బారి మల్సోర్, మేకల నాగేశ్వరరావు ఉన్నారు.

**బీఆర్ఎస్ వచ్చాకే ఖమ్మం అభివృద్ధి**
**ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ**

ఖమ్మం నగరం 58వ డివిజన్ బీసీ కాలనీలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత అధ్వర్యంలో ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడారు. ఖమ్మం నగరంలో నేడు మనం చూస్తున్న అభివృద్ధి బీఆర్ఎస్ వచ్చాకనే అయ్యిందని, నేను మంత్రిగా ఉండబట్టే ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. నగరంలో పేదలు నివాసం ఉన్న చోట, ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు ప్రభుత్వం కల్పించిన జీవో 58 ద్వారా వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చి ఆ ఇంటికి వారినే యజమానులుగా చేశానని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి ఖమ్మం అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వెంకటచారి, విజయ, శంకర్ రాజు, విశ్వనాథ చారి, ఆరెంపుల వీరభద్రం ఉన్నారు.

**డాక్టర్స్, మెడికల్ ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం**

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ ఆధ్వర్యంలో డాక్టర్లు, మెడికల్ ప్రతినిధులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో అజయ్‌కుమార్ మాట్లాడారు. నగరంలోని ఎస్‌సీ ఆఫీస్ రోడ్ ప్రముఖ డాక్టర్లు, వివిధ ఫార్మా కంపెనీల మెడికల్ ప్రతినిధులు అజయ్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్లకు, రిప్రెజెంటేటివ్స్‌కు అండగా వున్నానని, ఇక ముందు సహకారం అందిస్తానని చెప్పారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కి గృహలక్ష్మి ద్వారా ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షలు మంజూరు చేస్తామన్నారు. పల్లా కిరణ్ మాట్లాడుతూ.. అజయ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డా.కవిత, డా.రఘు, డా.చందన, డా.మోనిషా, డా.సౌమ్య, డా.సూర్య మిత్ర, డా.రెహన, డా.వెంకట్ క్రాంతి, మెడికల్ రిప్రజెంటేటివ్స్ జగన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మురిగిపోయినట్టే..

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎన్నికల ప్రచారంలో మంత్రి అజయ్

# బీఆర్ఎస్ సర్కార్‌లోనే 'పాలెం' అభివృద్ధి

రఘునాథపాలెం, నవంబర్ 26: బీఆర్ఎస్ సర్కారులోనే రఘునాథపాలం మండలం అభివృద్ధి సాధించిందని మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని దొనబంద, లచ్చిరాం తండా, ఈర్లపూడి, కొర్రతండా, రఘునాథపాలెం గ్రామాల్లో ఆదివారం పువ్వాడ అజయ్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈర్లపూడి ఎస్సీ కాలనీలో పువ్వాడ డప్పు కొట్టి, కళాకారుల నృత్యానికి, వాయిద్యాలకు డప్పు కలిపి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాలను పంచాయతీలుగా చేసి పరిపాలించేందుకు అవకాశం కల్పించామన్నారు. మీ గ్రామాల రాజ్యాధికారం మీకే కల్పించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుని గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. నేను చేసిన అభివృద్ధిని ఆయన చేశానంటూ కాంగ్రెస్ అభ్యర్థి చెప్పుకుంటున్నాడని, మీరే అడగండి ఏం చేశాడో..? ఎక్కడ చేశాడో అన్నారు. కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్





మాట్లాడుతున్న అజయ్‌కుమార్

**అంబేద్కర్ వాదాన్ని బలంగా నమ్మినవాడిని**

ఖమ్మం, నవంబర్ 26: అంబేద్కర్ వాదాన్ని బలంగా నమ్మినవాడిని కాబట్టే ఖమ్మం జడ్పీ సెంటర్లో 14 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించానని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం నగరంలోని 41వ డివిజన్ జమ్మిబండలో సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో అజయ్‌కుమార్ మాట్లాడారు. జడ్పీ సెంటర్ ప్రాంతానికి అంబేద్కర్ సెంటర్‌గా నామకరణం చేయించి నా చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకున్నానని అన్నారు. సీఎం కేసీఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయించి నూతన సెక్రటేరియట్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్‌గా నామకరణం చేసి దేశం మెచ్చిన నేతగా నిలిచారన్నారు. నాడు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తే ఆనాటి కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌పై కన్నుకుట్టి కాంగ్రెస్ అభ్యర్థిని పెట్టీ మరి అంబేద్కర్‌ను ఓడించేలా చేసిన చరిత్ర కాంగ్రెస్ పారీది కాదా అని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై అప్పుడు కాంగ్రెస్ కుట్ర పన్నిందని, గొంతు కోయడంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్నంత చరిత్ర ఏ పార్టీకి లేదన్నారు. ఇప్పుడు దేశానికి పట్టిన శని కాంగ్రెస్ పార్టీ అని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, అమరగాని వెంకన్న, ముడుసు జాకోబ్ ప్రతాప్, దామల్ల సత్యనారాయణ, యర్రా గంగాధర్, కె బిక్షం, అబ్బూరి శ్రీకాంత్, కొప్పుల రామారావు, తప్పెట భాస్కర్‌రావు, నల్లపు రమేశ్, ఏసుదాస్, లుర్ధు, జార్జి, పేతురు, కే.విజయ్, అరివికట్ల పుల్లయ్య, రెంటాల శ్రీను, ఆనంద్ కుమార్, వెంకటేశ్వర్లు, వేణు, సురేందర్ ఉన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## సెక్టార్ అధికారులకు వాహనాలు సిద్ధం

ఖమ్మం, నవంబర్ 26: ఎన్నికల విధుల్లో క్షేత్ర పర్యటనలకు సెక్టార్ అధికారులకు వాహనాలు సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 5 నియోజకవర్గాలకు గాను 131 రూట్లుగా విభజించినట్లు, ఇందుకు స్టాండ్ బైతో పాటు 148 వాహనాలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో ఖమ్మం నియోజకవర్గానికి 30 రూట్లకు 34, పాలేరుకు 27 రూట్లకు గాను 31, మధిరకు 25 రూట్లకు గాను 27, వైరాలో 22 రూట్లకు గాను 26, సత్తుపల్లిలో 27 రూట్లకు గాను 30 వాహనాలు జీపీఎస్ కనెక్టివిటీతో సిద్ధం చేశామని తెలిపారు. సెక్టార్ అధికారులు, తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేసి, వసతుల కల్పనపై పర్యవేక్షణ చేస్తారని, పోలింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారం చేస్తారని పేర్కొన్నారు.

## పువ్వాడ వసంతలక్ష్మి ఇంటింటి ప్రచారం

ఖమ్మం, నవంబర్ 26: ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరంలో 56 డివిజన్‌లో కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి ఆధ్వర్యంలో మంత్రి సతీమణి వసంత లక్ష్మి ఆదివారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. అజయ్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా అజయ్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయుకులు, సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్‌చార్జి కొల్లు పద్మ, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616